పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి కృషి

● దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

కొండమల్లేపల్లిలో రైతు సంబురాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి, జూలై 22 : వచ్చే మూడున్నర ఏండ్లలో పెండింగ్‌లో ఉన్న డిండి ఎత్తుపోతల, పెండ్లిపాకల రిజర్వాయర్ పెండింగ్‌లో ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ కొండమల్లేపల్లిలో ఆదివారం నిర్వహించిన సంబురాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు ఏక కాలంలో రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సమయంలో రైతులకు రుణమాఫీ చేశామని, తిరిగి మళ్లీ కాంగ్రెస్ హయాంలోనే సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేశారని అన్నారు. రైతులు రూ.2 లక్షల రుణమాఫీపై ఎలాంటి సందేహాలు పెట్టుకొవద్దని వచ్చే నెల 15 లోపు రుణమాఫీని పూర్తి చేస్తామన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో రానున్న ఐదేండ్లలో ఇళ్లు లేని నిరుపేదలకు 25 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని అన్నారు. కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆల్లంపల్లి నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, ఎంఏ సిరాజ్ ఖాన్, దూదిపాల శ్రీధర్‌రెడ్డి, ఊట్కూరి వేమన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆగస్టు 15 నాటికి పూర్తిగా రుణ మాఫీ చేస్తాం

పెద్దఅడిశర్లపల్లి : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 నాటికి పూర్తి రుణ మాఫీ చేస్తామని ఎమ్మెల్యే బాలూ నాయక్ అన్నారు. అంగడిపేట స్టేజీ వద్ద ఆదివారం రైతు సంబురాలు నిర్వహించి పెద్ద ఎత్తున ట్రాక్టర్ల ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని త్వరలో రైతు భరోసా కూడా అందించి ఆరు గ్యారంటీలను పూర్తి అమలు చేస్తామని అన్నారు. శ్రీశైలం సొరంగ మార్గం పూర్తి చేసి దేవరకొండ నియోజకవర్గానికి సాగు నీరు అందిస్తామని పెర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు యల్లయ్య , మాజీ ఎంపీపీ తేరా సత్యనారాయణరెడ్డి, జిల్లా నాయకులు కుక్కల గోపర్ధన్‌రెడ్డి, పాల్వాయి వెంకట్‌రెడ్డి, నాయకులు సతీశ్‌రెడ్డి, శ్రీనువాస్‌రెడ్డి, ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్, వంగాల వెంకట్‌రెడ్డి , సిరాజ్‌ఖాన్ పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

● సాయి నామస్మరణతో మార్మోగిన బాబా ఆలయాలు
● ఉదయం నుంచి బారులు తీరిన భక్తులు
● పూజల్లో పాల్గొన్న మంత్రి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి


మిర్యాలగూడ : హనుమాన్‌పేట సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నల్లగొండ షిర్డీసాయిబాబా ఆలయంలో అన్నదానం చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి

రామగిరి, జూలై 21: గురు(వ్యాస) పౌర్ణమిని ఆదివారం జిల్లా వ్యాప్తంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షిర్డీ సాయిబాబా ఆలయాలు అఖండ సాయి నామాస్మరణతో మార్మోగాయి. అన్ని ప్రాంతాల్లో సాయిబాబా ఆలయాలు ఉదయం నుంచి కిక్కిరిశాయి. నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్ షిర్డీ సాయి బాబా ఆలయ ఇరువైపులా వందల సంఖ్యలో భక్తులు బారులు తీరి బాబాను దర్శించుకున్నారు. అన్ని ఆలయాల్లో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్లగొండ, వట్టిమర్తిలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఆర్డీఓ రవి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, బాబాను దర్శించుకొని పూజలు చేశారు.

రామగిరిలోని షిర్డీ సాయినాథుడి ప్రత్యేక ఆరాధనోత్సవాలను ఆలయ ప్రధానార్చకుడు శనగల మురళీశర్మ, అర్చకులు శనగల మదన్‌మోహన్‌శర్మ వేదమంత్రోచ్చరణ మధ్య తెల్లవారుజామున 5 గంటల నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్నసంతార్పణతో బాబా ప్రసాదాన్ని అందించారు.

నార్కట్‌పల్లి : మండలకేంద్రంలోని సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నిడమనూరు: శాఖాపురం సాయిబాబా ఆలయంలో సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న దంపతులు

హాలియా షిర్డీసాయి మందిరంలో ..


నకిరేకల్ : ఐశ్వర్యసాయి మందిరంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చైర్మన్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి

కట్టంగూర్ : సాయిమణికంఠ ఆలయంలో పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు

నల్లగొండలోని ముషంపల్లిరోడ్డులో సాయిబాబా ఆలయంలో..

రైతుల సంక్షేమం కోసమే రుణమాఫీ

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రామగిరి : రాష్ట్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నది, అందులో భాగంగానే రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ కింది రూ. 32వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు రాష్ట్ర రోడ్లు భవనలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా రామగిరి(శివాజీనగర్), ముషంపల్లిరోడ్డులోని షిర్డీ సాయి బాబా ఆలయాల్లో బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగిరి ఆలయ అభివృద్ధికి తన వంతుగా సహకరిస్తామని చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపరామర్శ

నకిరేకల్ : 4వ వార్డు అధ్యక్షుడు జనార్దన్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, జూలై 21: నకిరేకల్ పట్టణంలోని 4వ వార్డు అధ్యక్షుడు అవిరెండ్ల జనార్దన్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వార్డు అధ్యక్షుడు జనార్దన్‌ను ఆదివారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కట్టంగూర్ మాజీ జడ్పీటీసీ తరాల బలరాం, నకిరేకల్ మాజీ ఎంపీటీసీ రాచకొండ వెంకన్న ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను ప్లే స్కూల్స్‌గా మార్చడం సరికాదు

● ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్లనాగరాజు

కొండమల్లేపల్లి :సమావేశంలో మాట్లాడుతున్న తాళ్ల నాగరాజు

కొండమల్లేపల్లి, జూలై 22 : అంగన్‌వాడీ కేంద్రాలను పే స్కూల్స్‌గా మార్చి ముడో తరగతి వరకు నిర్వహించాలని సర్కారు ప్రతిపాదించడం సరైంది కాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ కాంతి జూనియర్ కళాశాలలో ఆదివారం సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ప్లే స్కూల్‌గా మార్చి కేజీ నుంచి మూడో తరగతి వరకు విద్య అందించాలనే నిర్ణయం విద్యారంగానికి తీవ్ర నష్టం చేసే చర్య అని అన్నారు. రేవంత్ సర్కార్ పేద, మధ్య తరగతి విద్యార్థుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని అన్నారు.

పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షీప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయా లన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేశ్ అధ్యక్షతన కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ఖమ్మంపాటి శంకర్ పాల్గొన్నారు.

సబ్ జైల్ సూపరింటెండెంట్‌గా విష్ణువర్ధన్‌రెడ్డి

విష్ణువర్ధన్‌రెడ్డి

మిర్యాలగూడ, జూలై 21: మిర్యాలగూడ సబ్ జైలు సూపరింటెండెంట్‌గా బుర్రి విష్ణువర్ధన్ రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన లక్ష్మణ్‌బాబు చంచల్‌గూడకు బదిలీపై వెళ్లారు. కాగా చంచల్‌గూడ జైలులో పనిచేసిన విష్ణువర్ధన్‌రెడ్డి మిర్యాలగూడకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖైదీల్లో సత్ప్రవర్తన తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని, ఖైదీలకు మెరుగైన వసతులు కల్పించే విధంగతా చర్యలు చేపడ్తానని తెలిపారు. ఈ సందర్భంగా జైలు సిబ్బంది విష్ణువర్ధన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

ఆర్థిక సాయం

త్రిపురారం, జూలై 21: మండల కేంద్రానికి చెందిన ఆకారపు నారాయణమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి నారాయణమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి రూ.10వేలు అందచేశారు. ఆయనతోపాటు చేపూరి మట్టాచారి, పావనగుండ్ల నారాయణచారి, చంద్రమౌళి, గుంటోజు సతీశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

OLD AGE HOME
★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325766-All

PLOT FOR SALE
★YTDA Final Approved 92 Acres Mega Venture @ Bhuvanagiri Town Open Plots for Sale. Opp: Viver Hotel & Collectorate Building 100, 60, 40, 30 All CC Roads & Beautiful Parks, Avenue Plantation, Bank Loans AVL. 9949997199 / 9440415567 / 9866863131.
NT-327685

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూర్ : 9182777638

ఘనంగా అమ్మవారికి బోనాలు

అమ్మవారికి బోనాలు సమర్పించడానికి ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

అడవిదేవులపల్లి, జూలై 21: మండల కేంద్రంలోని మహిషాసురమర్ధిని అమ్మవారు, ఆంకాలమ్మ, పోలేరమ్మ అమ్మవారికి బోనాలను భక్తులు ఆదివారం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకుడు వెల్లటూరి రామ్మోహన్‌శర్మ మాట్లాడుతూ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని మహిళలు అమ్మవార్లకు బోనాలను సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నా. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

గురువుకు సన్మానం

మర్రిగూడ: విశ్రాంత ఉపాధ్యాయుడు మదన్ రెడ్డిని సన్మానిస్తున్న శివన్నగూడెం హైస్కూల్ పూర్వ విద్యార్థులు

మర్రిగూడ,జూలై 21 :మండలంలోని శివన్నగూడెం హైస్కూల్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు గురుపౌర్ణమి సందర్భంగా ఆదివారం విశ్రాంత గణితోపాధ్యాయుడు మదన్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.పూలమాల, శాలువాతో సత్కరించి పాదాభివందనం చేశారు. కార్యక్రమంలో శిష్యులు చెర్కు లింగం గౌడ్, కుంభం సురేందర్ రెడ్డి,జాల వెంకటేశ్, రవీందర్ రెడ్డి, శేఖర్, పవన్ పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి మాస కల్యాణం

చెర్వుగట్టులో స్వామివారి కల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

నార్కట్‌పల్లి, జూలై 21: పౌర్ణమి సందర్భంగా చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం పార్వతీ పరమేశ్వరులకు కల్యాణాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కల్యాణ తంతును అర్చకులు వైభవంగా నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈఓ నవీన్‌కు పూర్తిస్థాయిలో మౌలిక వసతుల కల్పించారు.

ఘనంగా కాళికామాత బోనాలు

నకిరేకల్ : కాళికామాత అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

నకిరేకల్, జూలై 21 : స్వయంభు కాళికామాత అమ్మవారి బోనాల పండుగ ఆదివారం నకిరేకల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. శనివారం స్థానిక శివాలయం, లక్ష్మీగణపతి ఆలయాల నుంచి అమ్మవారి ఉత్సవమూర్తిని ఊరేగింపుగా కాళీకామాత ఆలయం వద్దకు తీసుకువచ్చారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. భక్తులు కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బ్రహ్మదేవర రవిశంకర్, అధ్యక్షుడు యాదగిరిరెడ్డి, దైద రవీందర్, గాజుల సుకన్య, కందాల లక్ష్మీనారాయణరెడ్డి, గర్రె మురళి మోహన్, వైవైరెడ్డి, దికొండ ప్రకాశ్, కొండేటి శ్రీను, ప్రవీణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆటోను ఢీ కొన్న బైక్.. ఇరువురికి గాయాలు

నిడమనూరు, జూలై 21 : మూలమలుపు వద్ద ఆటోను బైక్ ఢీ కొన్న ప్రమాదంలో ఇరువురికి గాయాలయ్యాయి. ఈ ఘటన నర్సింహుల గూడెం సమీపంలోని నారెళ్ల గూడ మేజర్ కాల్వ పక్కన పార్వతీపురం క్రాస్ రోడ్ వద్ద ఆదివారం సాయంత్రం జరిగింది. మిర్యాలగూడ శాంతినగర్ కు చెందిన నాగార్జునపు పాపా చారి, నర్సింహాచారి నాగార్జునసాగర్ కు వెళ్లేందుకు బైక్ పై బయల్దేరారు. మదారి గూడెం కు చెందిన ఆటో పార్వతీపురం వెళ్లేందుకు క్రాస్ రోడ్డు వద్ద బైక్ ప్రమాదవశాత్తు ఆటోను వెనుక నుంచి ఢీ కొట్టింది. ప్రమాదంలో బైక్ నడుపుతున్న పాపా చారి తలకు తీవ్ర గాయాలవడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బైక్ పై వెనకాల కూర్చున్న నర్సింహాచారి కి స్వల్పగాయాలు కావడంతో 108లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపాల్ రావు తెలిపారు.

రుణమాఫీ చేయడంతో ప్రభుత్వం విఫలం

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్

కొండమల్లేపల్లి, జూలై 22 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన చేతగాక రైతుబంధుకు ఎగనామం పెట్టి రుణమాఫీ పేరుతో కొందరికీ మాత్రమే మాఫీ చేసిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతు భరోసా సొమ్ము రూ.20 వేల కోట్లకు పైగా అందులో కొంత రుణమాఫీకి మళ్లించి సొంత డబ్బా కొట్టకొంటున్నారని అన్నారు. 40 లక్షల మందికి పైగా రూ లక్ష లోపు రుణాలు తీసుకుంటే 11 లక్షల మందినే ఎలా ఎంపిక చేశారని ప్రశ్నించారు. పాస్ బుక్ ప్రామాణికం తీసుకోవాలని కానీ రేషన్ కార్డు ఎందుకు తీసుకున్నారని అన్నారు. రుణమాఫీకి రేషన్‌కార్డు నిబంధన పెడితే దాదాపు 18 లక్షల మంది రైతులు రుణ మాఫీ కోల్పోతారని తెలిపారు. ఎన్నికల ముందు రూ.2 లక్షల రూణమాఫీ అని చెప్పి నేడు షరతుల పేరట కొందరికీ మాత్రమే మాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మరోసారి మోసం చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ రమావత్ తులసీరాం నాయక్, మండల ఉపాధ్యక్షుడు రమావత్ శ్రీనునాయక్, మాజీ ఎంపీటీసీ ముడావత్ పాండు, జవహర్‌నాయక్ పాల్గొన్నారు.

ఎడమకాల్వ నీటి విడుదలలో వివక్ష వీడాలి: సీపీఎం

మిర్యాలగూడ (వేములపల్లి), జూలై 21: నాగార్జునసాగర్ ఎడమకాల్వ నీటి విడుదల విషయంలో ప్రభుత్వం జిల్లా రైతుల పట్ల వివక్షను వీడాలని సీపీఎం వేములపల్లి మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. వేములపల్లి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సాగర్ ఎడమకాల్వ నుంచి ఇప్పటికీ పలుమార్లు ఖమ్మం జిల్లా పాలేరు జలాశయానికి నీటిని తరలించుకుపోతున్నా నల్లగొండ జిల్లాలోని ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తూముల వద్ద అధికారులను కాపలా ఉంచి మరీ పెద్దదేవుల పల్లి నుంచి యథేచ్ఛగా పాలేరుకు నీటిని తరలించుకుపోతుంటే నల్లగొండ ప్రజాప్రతినిధులకు పట్టింపు లేదన్నారు. నల్లగొండలో నీళ్లు లేక చెరువులు, కుంటలు ఎండిపోయి భూగర్భజలాలు అడుగంటిపోయి రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోతున్నా పట్టించు కోవడం లేదన్నారు. పాల్వాయి రాంరెడ్డి, వల్లంపట్ల ప్రణీత్‌రెడ్డి, రొండి శ్రీనివాస్, కోడిరెక్క వెంకన్న, సైదులు, ఎల్లయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సకల ఔషధ నిధి ప్రకృతి

● సర్వ రోగాలకు ఆయుర్వేదంతో చికిత్స సాధ్యమే
● ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ రామచందర్ రావు, డాక్టర్ పద్మ

సదస్సు అనంతరం మాట్లాడుతున్న రామచందర్‌రావు

రామగిరి, జూలై 21: సలక ఔషధాల నిధి ప్రకృతి అని..దాన్ని పరిరక్షించుకుని సహజ సిద్ధమైన ఆయుర్వేద ఔషధాలను ఉపయోగించడంతో ఎన్నో రకాల దీర్ఘ, స్వల్పకాలిక వ్యాధులను నయం చేయవచ్చునని సిద్ధార్థ యోగా విద్యాలయం, రామచంద్ర ప్రకృతి వైద్య నిలయం ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ కే.వై రామచందర్‌రావు సూచించారు. నల్లగొండలోని చిన్నవెంకట్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ–సిద్ధార్థ యోగా విద్యానిలయం సంయుక్తంగా 'ప్రకృతి జీవన విజ్ఞానం–ఆరోగ్య సదస్సు'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రకృతిపై అవగాహన ఉంటే స్వల్ప, దీర్ఘకాలిక సమస్యలను ప్రకృతిలో లభించే ఫలాలు, గింజలు, ఆకులను ఉపయోగించుకొని సైతం వ్యాధులను దూరం చేసుకోవచ్చన్నారు. కొన్ని దశాబ్దాలుగా సిద్ధార్థ యోగా విద్యాలయం, రామచంద్ర ప్రకృతి ఆశ్రమాల ద్వారా లక్షల మందికి పైగా నేచురల్ లైఫ్ సైన్స్ పై అవగాహన కల్పిస్తూ బీపీ, షుగర్, థైరాయిడ్, పీసీఓడీ వంటి అనేక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స ద్వారా నయం చేశామన్నారు. డాక్టర్ పద్మ మాట్లాడుతూ రోజువారిగా తీసుకునే ఆహారం, ఇతర నియమాలపై అవగాహన కల్పించి స్ఫూర్తి నింపారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం కోసమే ఆరోగ్య సదస్సు ఏర్పాటు చేశామన్నారు. సదస్సులో 1200మందికి పైగా విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, ప్రముఖులు, టీచర్స్ పాల్గొన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సదస్సులో ఐబీసీ చానెల్ ఎండీ ఏచూరి శైలజ, బొమ్మపాల గిరిబాబు, ఎండీ అజీజ్, ముక్కముల నర్సింహ, గిరధర్, నాగమణిరెడ్డి, రమణ, పజ్జూరి రవీందర్‌రెడ్డి, పర్యావరణ వేత్త మిట్టపల్లి సురేశ్‌గుప్తా, జీవీ రావు పాల్గొన్నారు.

పురస్కారాలు

అనంతరం ప్రభుత్వ పాఠశాలల్లో 2023–24 విద్యా సంవత్సరం పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, ప్రశంసా పత్రాలు, జ్ఞాపిక అందజేసి శాలువాలతో సత్కారించారు. అలాగే 27 మంది ప్రధానోపాధ్యాయులు, 75మంది విద్యార్థులను సత్కారించి సన్మానించారు. ఈ కార్యక్రమంలోఎంఈఓ కత్తుల అరుంధతి, గున్నా రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ చండూరు సేవ అధ్యక్షుడిగా జానయ్య

నూతన అధ్యక్షుడి జానయ్యకు నియామక పత్రం అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

గట్టుప్పల్(చండూరు), జూలై 21 : లయన్స్ క్లబ్ చండూరు సేవ కొత్త కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లయన్ సంగు జానయ్య మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ మోహన్ రావు తీగల, సెకండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కేవీ ప్రసాద్ సమక్షంలో భాధ్యతలు స్వీకరించారు. అనంతరం జానయ్యను క్లబ్ సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యదర్శి, కోశాధికారిగా లయన్ లతీఫ్ పాషా, లయన్ వెంకట్‌రెడ్డి ఏనుగు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పున్న శ్రీశైలం, గంజి యాదగిరి, సతీశ్, నెల్లూరి శ్రీనివాసులు, కోడి శ్రీనివాస్, దోటి వెంకన్న, శ్రీనివాసులు, లవ కుమార్, రఘుమారెడ్డి, నాగరాజు, మహేందర్, కోడి అరుణ, లేడీస్ కో ఆర్డినేటర్ స్వాతి సంగు, నాగలక్ష్మి, శ్రీవాణి పాల్గొన్నారు.

అజిలాపురం రోడ్డు బాగు చేయాలని గ్రామస్తుల ఆందోళన

రోడ్డుపై ఆందోళన వ్యక్తం చేస్తున్న అజిలాపురం గ్రామస్తులు

మర్రిగూడ, జూలై 21 : మండలంలోని నర్సింహాపురం గేట్ నుంచి నర్సింహాపురం–అజిలాపురం గ్రామాలను కలిపే రోడ్డును బాగు చేయాలని డిమాండ్ చేస్తూ అజిలాపురం గ్రామస్తులు ఆదివారం రోడ్డుపై ఆందోళన వ్యక్తం చేశారు. 5కి.మీ దూరం ఉన్న ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మారిస్తే హైదరాబాద్ వెళ్లే డబుల్ రోడ్డుకు అనుసంధానం అవుతుందన్నారు. రోడ్డుపై నున్న కంకర తేలిపోయి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల్లో హామీ లిచ్చి ఓట్లేయించుకున్న ప్రజాప్రతినిధులు ముఖం చాటేశారని ఆరోపించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రొక్కం భాస్కర్ రెడ్డి, మెగావత్ చందూనాయక్,ర ఘు, శ్రీనివాస్, రమేశ్, శ్రీధర్, శ్రీను, భగవంత్‌రెడ్డి, జంగయ్య, శంకర్, శ్రీశైలం, శ్రీకాంత్, రవి,యాదగిరి,మల్లేశ్,సుధాకర్ పాల్గొన్నారు.